www.apteachers.in

తెలుగు తోట - 1

ఒకటవ తరగతి

పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి

కె. వెట్రిసెల్వి ఐ.ఏ.ఎస్
ప్రత్యేక అధికారిణి
పాఠశాల విద్య
ఆంధ్రప్రదేశ్

డా. బి. ప్రతాప్‌రెడ్డి
సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ
ఆంధ్రప్రదేశ్

డి. మధుసూదన రావు
సంచాలకులు
ప్రభుత్వ పాఠ్య పుస్తక ముద్రణాలయం
ఆంధ్రప్రదేశ్

సంపాదక వర్గం

డా. డి. చంద్రశేఖరరెడ్డి
విశ్రాంత ప్రధానాచార్యులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల, హైదరాబాద్.

డా. రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
విశ్రాంత ఆచార్యులు, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం,

డా. పరిమి రామనరసింహం
విశ్రాంత తెలుగు ఆచార్యులు, కేంద్ర విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా. కడిమెళ్ళ వరప్రసాద్
విశ్రాంత తెలుగు పండితులు, నర్సాపురం, పశ్చిమగోదావరి.

శ్రీ ఆలూరు శిరోమణిశర్మ
విశ్రాంత తెలుగు పండితులు, నెల్లూరు

గౌరవ సలహాదారులు

శ్రీ వాడ్రేవు సుందరరావు విశ్రాంత అధ్యాపకులు, తణుకు
డా. సి.ఎ. ప్రసాద్ నయీతాలిం జాతీయ కమిటీ సభ్యులు
శ్రీ సి.వి. కృష్ణయ్య విశ్రాంత ఉపాధ్యాయులు, కృష్ణా జిల్లా

SCERT ANDHRA PRADESH

సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

www.apteachers.in
© Government of Andhra Pradesh, Amaravati

First Published 2020

All rights reserved

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

SCERT ANDHRA PRADESH

This book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

సమగ్ర శిక్షా, పాఠశాల విద్యాశాఖ,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

Printed in India
at the A.P. Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

ముందుమాట

జ్ఞానానికి మాధ్యమం భాష. విజ్ఞాన విస్తరణకు వాహిక భాష. శిశువు శారీరక వికాసానికి తల్లిపాలు తోడ్పడినట్లుగా మానసిక వికాసానికి తోడ్పడేది మాతృభాష. శ్వాసలాంటి భాషను పిల్లలు సహజంగానే నేర్చుకుంటారు. తల్లిపాలు జీర్ణం చేసుకున్నంత తేలికగా అవగాహన చేసుకోగలరు. అలా సహజంగానే మాతృభాష అలవడే పిల్లల్లో భాషా సామర్థ్యాలన్నీ పెంపొందే విధంగా బోధించడంలో ఉపాధ్యాయులకు, నేర్చుకోవడంలో విద్యార్థులకు దోహదపడే సాధనం పాఠ్యపుస్తకం.

నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం 2009, జాతీయ నూతన విద్యావిధానం ఎన్ఇపి–2019 సూచించిన విధంగా బాలలందరికీ అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు, బాలల సమగ్ర వికాసానికి పాఠ్యప్రణాళికలు దోహదపడేందుకు అనుకూలంగా ఈ పాఠ్యపుస్తక రూపకల్పనకై భాషాబోధనా లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగింది.

భాషాబోధనా లక్ష్యాలకు అనుగుణంగా నూతన పాఠ్యపుస్తకాలు పిల్లలు ఆడుతూ, పాడుతూ, స్వేచ్ఛగా మాట్లాడుతూ ఆనందంగా భాషను నేర్చుకునేవిధంగా సన్నివేశ పద్ధతిలో రూపొందించబడ్డాయి. ప్రతి పాఠం చక్కని సన్నివేశ చిత్రంతో ప్రారంభమవుతుంది. అట్లాగే ఉత్తమ సాహిత్యకారులు రచించిన అభినయ గేయాలతో పాఠాలు ప్రారంభం కావడం విశేషం.

'ఇవి చేయండి' శీర్షికతో వినండి – మాట్లాడండి, చదవండి, రాయండి, సృజనాత్మకత వంటి భాషా సామర్థ్యాలను సాధించేందుకు ఆట, పాట, మాట, కథలు, చిత్రకథలు, సన్నివేశాలు, సంఘటనల రూపంలో ఆసక్తికరమైన అభ్యాసాలను రూపొందించడం మరో విశేషం. అంతేకాకుండా పాఠ్యపుస్తకం పాఠాల సంఖ్య, పేజీల సంఖ్య తగ్గిస్తూ ఆకర్షణీయమైన చిత్రాలతో పిల్లలు ఇష్టపడే విధంగా రూపొందించబడింది.

పాఠ్యపుస్తకానికి అనుబంధంగా భాషాసామర్థ్యాల సాధనకై ప్రత్యేకంగా అభ్యాసం కొరకు **సాధన** అనే పేరుతో ఆలోచనాత్మకమైన, ఆచరణీయమైన, ఆసక్తికర అభ్యాసాలతో ఆడుతూ, పాడుతూ నేర్చుకునేలా, వ్యక్తిగత, జట్టుకృత్యాలతో రూపొందించడం మరో ప్రత్యేకత.

అమ్మ ఒడి నుండి అప్పుడే బడికి చేరిన బాలలను పాఠశాలకు సంసిద్ధుల్ని చేసేందుకై సంసిద్ధతా పాఠాలు కూడా జోడించడం మరో ఆకర్షణ.

పిల్లల పరిసరాలలోని సామాజిక నేపథ్యాలనే పాఠ్యాంశాలుగా మార్చి పిల్లల సామర్థ్యాలు, పిల్లల ఆసక్తులు, పర్యావరణ స్పృహ, దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయాలు, సృజనాత్మకత, నైతిక విలువలకు పెద్దపీట వేసి చక్కటి ఇతివృత్తాలతో పాఠాలు రూపొందించ బడ్డాయి. తెలుగువారి ప్రజాకవి వేమన శతకపద్యాలను 'పద్యరత్నాలు' శీర్షికతో ఒకటవ తరగతిలో నేర్పించడం మరో ప్రత్యేకత. పాఠ్యపుస్తక తాత్వికతను అర్థంచేసుకొని, అర్థవంతమైన బోధనకు సహకరించేలా ఉపాధ్యాయులకు కరదీపికను కూడా అందిస్తున్నాం.

పాఠ్యపుస్తకాన్ని సమర్థంగా ఉపయోగించడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనది. భాషాసామర్థ్యాల సాధనకు కేవలం పాఠ్యపుస్తకానికే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, భాషావనరులను, పఠనసామగ్రిని వినియోగించుకుని బోధనాభ్యసన ప్రక్రియలను చేపట్టాలని ఉపాధ్యాయులందరినీ కోరుతున్నాం.

మునుపెన్నడు లేనివిధంగా విద్యలో వినూత్న మార్పులు తీసుకురావడానికి నూతన పాఠ్యపుస్తకాలను ప్రతిష్ఠాత్మకంగా రూపొందించడానికి స్వయంగా పూనుకుని మార్గదర్శనం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు. కని విని ఎరుగని రీతిలో పాఠ్యపుస్తక రూపకల్పనలో ప్రత్యక్షంగా సూచనలు చేసి, సమీక్షలు నిర్వహించి, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యత గల పాఠ్యపుస్తకాల తయారీకి దిశానిర్దేశం చేసిన పాఠశాల విద్యాశాఖామాత్యులు గౌరవనీయులైన డా॥ ఆదిమూలపు సురేష్‌గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో దిశానిర్దేశం చేసిన పాఠశాల విద్య ప్రధాన కార్యదర్శి శ్రీ బుడితి రాజశేఖర్, ఐ.ఎ.ఎస్ గారికి, సలహాలు, సూచనలు ఇచ్చిన పాఠశాల విద్య కమీషనర్ శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ఐ.ఎ.ఎస్.గారికి, ఆంగ్ల మాధ్యమ ప్రత్యేక అధికారిణి కె. వెట్రిసెల్వి, ఐ.ఎ.ఎస్.గారికి, అకడమిక్ అడ్వైజరీ బోర్డు సభ్యులకు, సంపాదక బృందానికి, సలహాదారులకు, విషయనిపుణులకు, పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, లే అవుట్ డిజైనింగ్ చేసినవారికి, చిత్రకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ పాఠ్యపుస్తకం పిల్లల భవిష్యత్తుకు అవసరమైన భాషాపాటవాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం. ఈ పాఠ్యపుస్తకంపై సూచనలను, సలహాలను ఆహ్వానిస్తున్నాం.

డా. బి. ప్రతాప్‌రెడ్డి
సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్

www.apteachers.in
SCERT ANDHRA PRADESH

వందే మాతరం

www.apteachers.in

– బంకించంద్ర ఛటర్జీ

వందే మాతరం వందే మాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం వందే మాతరం
శుభ్రజ్యోత్స్నాపులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందే మాతరం.

మా తెలుగు తల్లి

– శంకరంబాడి సుందరాచారి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

SCERT ANDHRA PRADESH

జాతీయ గీతం

www.apteachers.in

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే!

భారత భాగ్యవిధాతా!

పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,

ద్రావిడ, ఉత్కళ, వంగా!

వింధ్య, హిమాచల, యమునా, గంగా!

ఉచ్ఛల జలధి తరంగా!

తవ శుభనామే జాగే!

తవ శుభ ఆశిష మాఁగే

గాహే తవ జయగాథా!

జనగణ మంగళదాయక జయహే!

భారత భాగ్య విధాతా!

జయహే! జయహే! జయహే!

జయ జయ జయ జయహే!!

SCERT ANDHRA PRADESH

ప్రతిజ్ఞ

– పైడిమర్రి వెంకటసుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్నవారు

www.apteachers.in

శ్రీనివాసుల రఘురామ్
ఉపాధ్యాయులు
ఆదర్శ ప్రాథమిక పాఠశాల (LNC), పేరేచర్ల,
మేడికొండూరు మండలం, గుంటూరు (జిల్లా)

[illegible]
ఉపాధ్యాయులు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
చినారికట్ల (జనరల్), కొనకనమిట్ల
(మండలం), ప్రకాశం (జిల్లా)

కోసూరి రవికుమార్, LFL HM
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
(ST కాలనీ), దాచేపల్లి - దాచేపల్లి (మండలం),
గుంటూరు (జిల్లా)

ఆళ్ళ వరహా గణేశ్
ఉపాధ్యాయులు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
కొండకొప్పాక, అనకాపల్లి (మండలం),
విశాఖపట్నం (జిల్లా)

డా॥ అవ్వారి భద్రావతి
ఉపాధ్యాయిని
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
మెయిన్, మన్నవ, పొన్నూరు
(మండలం), గుంటూరు (జిల్లా)

అగుదూరి సరళమ్మ
ఉపాధ్యాయిని
మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,
సి.కె.పల్లి, చిత్తూరు (జిల్లా)

కొచ్చెర్ల శేషగిరిరావు
ఉపాధ్యాయులు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
ఉప్పరవానిపేట, గార (మండలం),
శ్రీకాకుళం (జిల్లా)

యర్రబోని సుశీలమ్మ
ఉపాధ్యాయిని
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
గూడూరుపల్లి, పుంగనూరు మండలం,
చిత్తూరు (జిల్లా)

కలమట సోమేశ్వర రావు
ఉపాధ్యాయిని
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
జె.ఆర్.పురం, రణస్థలం మండలం,
శ్రీకాకుళం జిల్లా.

సాగి వెంకట రవిప్రసాద్ LFL HM
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
మల్లవోలు, మాచవరం మండలం,
గుంటూరు జిల్లా.

బూసురోతు రాజేశ్వర రావు
ఉపాధ్యాయులు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
వాడపాలెం, గార (మండలం), శ్రీకాకుళం (జిల్లా)

గజ్జెల దుర్గారావు
ఉపాధ్యాయులు
మం.ప. ప్రాథమికోన్నత పాఠశాల,
చెరువు మాదవరం, జి.కొండూరు మం.
కృష్ణా (జిల్లా)

నక్కా డేవిడ్ రాజు
ఉపాధ్యాయులు
మం.ప.ప్రా. పాఠశాల నెం.1, గోపాలపురం,
రావులపాలెం మండలం, తూర్పు గోదావరి జిల్లా

సయ్యద్ ఖాసీం
ఉపాధ్యాయులు
మం. ప. ప్రాథమికోన్నత పాఠశాల,
కొటికలపూడి, ఇబ్రహీంపట్నం,కృష్ణా (జిల్లా)

విషయనిపుణులు, సమన్వయకర్తలు

డా. టి.వి.ఎస్. రమేష్
పాఠ్యపుస్తకాల సమన్వయకర్త
విద్యాప్రణాళిక పాఠ్యపుస్తక విభాగము,
రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ
ఆంధ్రప్రదేశ్

శ్రీనివాసుల రఘురామ్
తెలుగు పాఠ్యపుస్తక సమన్వయకర్త
మం.ప. ఆ. ప్రా. పాఠశాల, పేరేచెర్ల, మేడికొండూరు,
గుంటూరు జిల్లా

సాంకేతిక సహాయకులు, విషయ నిపుణులు

వేంపల్లి గంగాధర్
జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, ముద్దనూరు,
వై.ఎస్.ఆర్. కడప జిల్లా

వంగీపురం స్వర్ణలత
ఎస్.పి.పి.ఆర్.ఆర్. జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాల, తాళ్ళపూడి,
పశ్చిమగోదావరి జిల్లా

మూల తాతయ్య
గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల,
కిల్లోయి, మందాస, శ్రీకాకుళం జిల్లా

చిత్రకారులు
ఉత్తమ్

లే అవుట్ డిజైనింగ్
స్టార్ మీడియా సర్వీసెస్, హైదరాబాద్

SCERT ANDHRA PRADESH

ఉపాధ్యాయులకు సూచనలు

www.apteachers.in

- అమ్మ భాషలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ ఆడుతూ, పాడుతూ, మాట్లాడుతూ ఆనందంగా భాష నేర్చుకోవడం అనే లక్ష్యంతో ఈ పాఠ్యపుస్తకం రూపొందించబడింది.
- పిల్లలు వినడం, ఆలోచించి మాట్లాడడం, ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని సొంతమాటల్లో చెప్పడం, భావాన్ని గ్రహించడం, రాయడం, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి సామర్థ్యాలను సాధించడానికి వీలుగా ఈ తెలుగు పాఠ్యపుస్తకం రూపొందింది.
- ప్రతి పాఠమూ చిత్రంతో కూడిన సన్నివేశంతో, గేయంతో ప్రారంభమౌతుంది.
- ప్రతి పాఠంలో కూడా వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి సామర్థ్యాలకు సంబంధించిన అభ్యాసాల వద్ద ప్రత్యేక చిత్రాలు (లోగోలు) ఉన్నాయి.
- పాఠాన్ని ప్రారంభించేముందు చిత్రం ఆధారంగా పిల్లలచేత మాట్లాడించాలి. ఆలోచింపచేసే ప్రశ్నలు అడగాలి.
- ఆ తర్వాత పాఠాన్ని బోధించాలి. గేయాలను చెప్పడానికి ముందుగానే గేయాన్ని చార్టుమీద, లేదా బోర్డుమీద రాయాలి. ఉపాధ్యాయులు చదివి వినిపించాలి. పిల్లలచేత పలికించాలి. అభినయంతో పాడేలా అభ్యాసం కల్పించాలి.
- గేయం / పాట... దీనిలో నేర్పాల్సిన కీలకపదాన్ని పిల్లలచేత గుర్తింపజేయాలి. దీనిలో అక్షరాలను స్పష్టంగా పలకడం, చదవడం, రాయడం చేసేలా అభ్యాసం కల్పించాలి.
- పాఠంలోని కీలకపదంలో ఉన్న అక్షరాలను వర్ణమాల చార్టులో గుర్తింపజేయాలి.
- వినడం, మాట్లాడడం వంటి కృత్యాలను పూర్తి తరగతి గది కృత్యంగా నిర్వహించాలి. అందరు పిల్లలూ స్వేచ్ఛగా మాట్లాడేలా ప్రోత్సహించాలి.
- చదవడం, రాయడం అభ్యాసాలను జట్టు కృత్యాలుగా నిర్వహించాలి.
- చదవడం, రాయడం నేర్పడానికి అవసరమైన వర్ణమాల, పదజాల పట్టికల వంటివాటిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి. బోధనాభ్యసన ప్రక్రియల్లో వినియోగించాలి.
- చదవడం, రాయడం అభ్యాసాలకు సంబంధించిన సూచనల గురించి పిల్లలకు అవగాహన కల్పించాలి. పిల్లలు వీటిని వ్యక్తిగతంగా రాసేలా చూడాలి.
- తెలుగు పాఠ్యపుస్తకంతోపాటు తప్పనిసరిగా పిల్లలచేత అభ్యాసికలో అభ్యాసాలు చేయించాలి. ప్రతిరోజూ పిల్లలచేత పదాలను రాయించాలి. ఉక్తలేఖనం చెప్పాలి.
- ఈ పాఠ్యపుస్తకం పదపద్ధతిలో రూపొందించినందువల్ల కీలక పదానికి సంబంధించి చిత్రంతో కూడిన పాఠాలు ఉంటాయి. కాబట్టి వర్ణమాల క్రమంలో పరిచయం చేయలేదు. సందర్భోచితంగా అర్థవంతమైన ప్రక్రియ ద్వారా పరిచయం చేశారు. చివర వర్ణక్రమాన్ని పరిచయం చేశారు.
- పాఠ్యపుస్తకం ద్వారా వీలైనన్ని ఎక్కువ పదాలను పరిచయం చేయడానికి బదులు నిత్యజీవితంలో వినియోగించే పదాల ఆధారంగా చదవడం, రాయడం కోసం అభ్యాసాలు ఉన్నాయి. తెలిసిన పదాలలోని అక్షరాలతోనే నూతన పదజాల నిర్మాణం చేసేలా, వినియోగించేలా అభ్యాసాలు ఉన్నాయి.
- ఒకటవ తరగతి ప్రారంభంలో పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడడానికి, సంసిద్ధులను చేయటానికి సంసిద్ధతా పాఠాలు ప్రత్యేక పుస్తకంగా ఇవ్వబడుతున్నాయి. ఇవి సన్నివేశ చిత్రాలు, అభినయ గేయాలు, కథలు, చిత్రకథలు రూపంలో ఉన్నాయి. వీటిని చూపించి పిల్లలచేత మాట్లాడించాలి, పాడించాలి, రంగులు వేయించాలి.
- ఒకటవ తరగతి పూర్తయేసరికి పిల్లలు సరళపదాలు చదవడం, రాయడం చేయగలుగుతారు. ఈ లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- పాఠశాలలకు సరఫరా చేసిన బాలసాహిత్యం, వానచినుకులు, కథావాచకాలు, కథల కార్డుల వంటివాటిని అదనపు పఠనసామగ్రిగా వినియోగించాలి.
- ప్రతిరోజూ తెలుగు భాషాబోధనకు కేటాయించిన 85 ని॥ల సమయంలో పాఠ్యపుస్తకం, సాధన ఆధారంగా అభ్యాసాలను చేయిస్తే, గ్రంథాలయ పుస్తక పఠనం కోసం కేటాయించిన పీరియడ్‌లో వానచినుకులు పుస్తకాలను, బాలసాహిత్యాన్ని, అదనపు పఠన సామగ్రిని తప్పనిసరిగా వినియోగించాలి.
- పిల్లల అభ్యసనాన్ని పాఠ్యపుస్తకానికే పరిమితం చేయకుండా, వీలైనంత ఎక్కువగా పఠనసామగ్రిని, బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి భాషాసామర్థ్యాలను సాధింపజేయాలి.

SCERT ANDHRA PRADESH

సాధించవలసిన సామర్థ్యాలు

www.apteachers.in

I. వినండి - మాట్లాడండి

- పరిచితమైన కథలు, పాటలు, సంభాషణలు విని అర్థంచేసుకోవాలి.
- విన్న అంశం గురించి ఎవరు? ఏమిటి? ఎక్కడ? వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలగాలి.
- సూచనలు విని అర్థం చేసుకొని ఆ ప్రకారం చేయగలగాలి.
- వింటున్నప్పుడు అక్షరాల మధ్య, ధ్వని భేదాలను గుర్తించగలగాలి.
- తెలిసిన, చూసిన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడగలగాలి.
- చిత్రాల ఆధారంగా మాట్లాడగలగాలి. అనగా ఎవరున్నారు? ఏం జరుగుతుంది? ఏం చేస్తున్నారు? వంటి అంశాలు చెప్పగలగాలి.
- వర్ణమాల, సరళపదాలను స్పష్టంగా పలకగలగాలి.

II. చదవండి

- గేయాలు, పాటలు వంటి వాటిలో వాక్యాలను గుర్తించగలగాలి.
- ఇచ్చిన అంశంలో కీలకపదాలను, వాటిలోని అక్షరాలను గుర్తించగలగాలి.
- పదాలలోని అక్షరాలను వర్ణమాల చార్టులో గుర్తించగలగాలి.
- సరళపదాలు, సరళమైన వాక్యాలను ధారాళంగా, తప్పులేకుండా చదవగలగాలి.
- చదువుతున్న పదాలలో కీలక అక్షరాలను గుర్తించి గళ్ళలో రాయగలగాలి.
- చిత్రాలతో పదాలను జతచేయగలగాలి.

III. రాయండి

- నేర్చుకున్న అక్షరాలను ఉపయోగించి సొంతంగా పదాలను రాయగలగాలి.
- వర్ణమాల ఆధారంగా సరళపదాలు రాయగలగాలి.
- చుక్కలు కలుపుతూ అక్షరాలు రాసే క్రమాన్ని తెలుసుకోగలగాలి.
- చిత్రం ఆధారంగా సరళపదాలను రాయగలగాలి.
- తప్పులేకుండా, అందంగా రాయగలగాలి.
- ఉక్తలేఖనం రాయగలగాలి.

IV. సృజనాత్మకత

- గేయాలను అభినయంతో పాడాలి.
- చిత్రాలు గీసి, రంగులు వేసి పదాలు రాయగలగాలి.
- చిత్రం ఆధారంగా కథను ఊహించి చెప్పగలగాలి.

G5V9H4

SCERT ANDHRA PRADESH

విషయసూచిక

www.apteachers.in

క్ర.సం.	పాఠం	నేర్చుకోవలసినవి	నెల	పేజి
♦	బాలగేయాలు	అభినయంతో పాడటం	జూన్ నుండి జులై వరకు	2 – 5
♦	అమ్మ చిత్రం	స్వేచ్ఛగా మాట్లాడటం		6 – 7
♦	అక్షర గేయాలు, వర్ణమాల	వర్ణమాల పరిచయం		8 – 9
♦	అక్షర పరిచయం చిత్రాలు	వర్ణమాల మౌఖిక పరిచయం		10 – 19
♦	ఆడుకుందాం – వర్ణమాల ఆట			20 – 21
1.	పడవ	ప, డ, వ	ఆగష్టు	22
	చందమామ రావె	న, స	,,	26
2.	మేలుకొలుపు	గ, ం	,,	30
	ఉడత ఉడత హూచ్	ఉ, త	సెప్టెంబర్	34
3.	తకధిమితోం	బ, ల	,,	38
	అరక	అ, ర, క	,,	42
4.	ఊహల ఊయల	ఊ, య	అక్టోబర్	46
	బావా బావా పన్నీరు	మ, చ	,,	50
5.	ఆట	ఆ, ట	నవంబర్	54
	జడ – దండ	జ, ద	,,	58
6.	ఇల్లు – ఈగ	ఇ, ఈ	,,	62
	ఎలుకమ్మ	ఎ, ఏ, ఐ	డిశంబర్	66
7.	అమ్మ ఒడి	ఒ, ఓ, ఔ	,,	70
	మేఘం – ఛత్రం	ఖ, ఘ, ఛ, ఝ, ఋ	,,	74
8.	పాఠశాల పండుగ	ఠ, ఢ, ణ, థ, ధ	జనవరి	78
	శుభదాయిని	ఫ, భ, శ, ష, హ, ళ, క్ష	,,	82
9.	గలగల మాటలు	అక్షరమాల	ఫిబ్రవరి	86
	గుణింతాలం	గుణింతగుర్తుల పరిచయం	,,	90
♦	పద్యరత్నాలు	విలువలు		94 – 95

సూచన: ప్రతి రెండు పాఠాలకు ఒక పద్యాన్ని నేర్పించండి

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

F7F2S2

జేజేలు

అమ్మకు జేజే
నాన్నకు జేజే
బంగరు భారత
భూమికి జేజే
చదువులు నేర్పే
గురువుకు జేజే
అన్నం పెట్టే
రైతుకు జేజే

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఆనందం - ఆనందం

ఆనందం ఆనందం
ఆటలె పిల్లలకానందం
ఆనందం ఆనందం
పాటలె పిల్లలకానందం
ఆనందం ఆనందం
ఆటలు, పాటలె ఆనందం
ఆనందం ఆనందం
అల్లరె పిల్లలకానందం.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

తారంగం - తారంగం

తారంగం తారంగం
తాండవ కృష్ణ తారంగం
వేణునాథా తారంగం
వేంకట రమణ తారంగం
వెన్నదొంగా తారంగం
చిన్ని కృష్ణా తారంగం

SCERT ANDHRA PRADESH

తాయిలం

www.apteachers.in

ఆటలు ఆడీ పాటలు పాడీ
అలసీ వచ్చానే
తియ్యాతీయని తాయిలమేదో
తెచ్చీపెట్టమ్మా
గూటీలోని బెల్లం ముక్క
కొంచెంపెట్టమ్మా
చేటాలోని కొబ్బరికోరూ
చారెడు తియ్యమ్మా
అటకామీదీ అటుకులకుండా
అమ్మా దింపమ్మా
తియ్యాతియ్యని తాయిలమేదో
తీసీపెట్టమ్మా



SCERT ANDHRA PRADESH

అమ్మ

www.apteachers.in

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

SCERT ANDHRA PRADESH

అక్షర గేయాలు

www.apteachers.in

అచ్చుల గేయం

అమ్మ మొదటి దైవం

అమ్మ మొదటి దైవము
ఆవు పాలు మధురము
ఇటుక గోడ మందము
ఈల పాట విందము
ఉడుత తోక అందము
ఊయలూగు చందము
ఎలుక వల్ల నష్టము
ఏనుగెక్కుటిష్టము
ఐస్‌క్రీం చల్లన
ఒంటె నడక మెల్లన
ఓడ నీట తేలును
ఔటు భలే పేలును.

హల్లుల గేయం

అక్షరాల జల్లులు

హల్లులోయ్ హల్లులు
– అక్షరాల జల్లులు
క, ఖ, గ, ఘ, ఙ
– కలిసీ మెలిసీ ఆడేద్దాం
చ, ఛ, జ, ఝ, ఞ
– చక్కగ పాటలు పాడేద్దాం
ట, ఠ, డ, ఢ, ణ
– టక్కున జవాబు చెప్పేద్దాం
త, థ, ద, ధ, న
– తగవులు లేక కలిసుందాం
ప, ఫ, బ, భ, మ
– పెద్దల మాటలు పాటిద్దాం
య, ర, ల, వ, శ, ష, స
– ఎల్లరి మనసులు గెలిచేద్దాం
హ, ళ, క్ష, ఱ
– హాయిహాయిగా చదివేద్దాం

SCERT ANDHRA PRADESH

వర్ణమాల

www.apteachers.in

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః ఁ

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ ష స హ ళ క్ష ఱ

SCERT ANDHRA PRADESH

సూచన :
- గళ్ళలో ఉన్న ౠ, ఌ, ౡ, ఁ, ౘ, ౙ, ఱ అక్షరాలు ప్రస్తుతం వాడుకలో లేవు.
- గళ్ళలో ఉన్న ఙ, ఞ అక్షరాలను పై తరగతులలో నేర్చుకుంటారు. వాటి ఉపయోగం తెలుసుకుంటారు.
- ' క్ష ' ను సంయుక్తాక్షరంగా గుర్తించాలి. దానికి ప్రత్యేక లిపి చిహ్నం ఉన్నది కాబట్టి దానిని వర్ణమాలలో చూపించే సంప్రదాయం ఉంది.

అక్షర పద చిత్రాలు

www.apteachers.in

అ

అమ్మ

అరటి

ఆ



ఆవు

ఆకు

ఇ

ఇల్లు



ఇటుక

ఈ



ఈల

ఈగ

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఉ

ఉడత

ఉట్టి

ఊ

ఊయల



ఊడ

ఋ

ఋషి



ఋక్షం

ఎ

ఎలుక



ఎద్దు

ఏ



ఏనుగు

ఏతం

SCERT ANDHRA PRADESH

ఐ


www.apteachers.in

ఐరావతం

ఐరేని

ఒ

ఒంటె

ఒడ్డాణం

ఓ

ఓడ

ఓదనం

ఔ



ఔషధం

ఔటు

అం

అంగడి

అందెలు

అః

అంతఃపురం

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

క

కన్ను



కప్ప

ఖ



ఖర్జూరం



ఖరం

గ

గరిటె

గడియారం

ఘ

ఘంటిక



ఘటం

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

చ

చక్రం

చందమామ

ఛ

ఛత్రం

పింఛం

జ



జడ



జల్లెడ

ఝ

ఝరి



ఝషం

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ట



టమాట

పీట

ఠ



పాఠశాల

కంఠం

డ

డబ్బా

డప్పు

ఢ



ఢంక



ఢమరుకం

ణ



బాణం

వీణ

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

త



తలుపు

తబల

థ

గ్రంథం

రథం

ద

దండ

దంతం

ధ

ధనం

ధనియాలు

న

నత్త

నంది

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ప

పలక



పనస

ఫ



ఫలం

ఫలకం

బ

బంతి

బండి

భ

భజన

భరిణె

మ



మంచం



మందారం

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

య

యతి

యంత్రం

ర

రంపం



పార

ల

లడ్డు

తల

వ



వల

వంకాయ

శ

శంఖం

కలశం

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ష

వేషం

మేషం

స

సంచి

సజ్జ

హ



హంస



సింహం

ళ

తాళం

గంగాళం

క్ష



ద్రాక్ష

నక్షత్రం

SCERT ANDHRA PRADESH



www.apteachers.in
SCERT ANDHRA PRADESH

www.apteachers.in

SCERT ANDHRA PRADESH

I6K9Y1

1 పడవ

www.apteachers.in

ప,డ,వ

చిన్నపడవ పెద్దపడవ
చిత్రమైన కత్తిపడవ
నీటి మీద నడిచేటి
నీటైన నా పడవ

కాగితంతొ చేసినట్టి
ఆగిపోని ఈ పడవ
వాన కురిసినంతనే
వదలాలి నా పడవ



SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.



SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "పడవ" పదానికి '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "పడవ" పదానికి '◯' చుట్టండి.

వేద పడవ బొమ్మ గీసింది

పవన్ కాగితపు పడవ చేశాడు

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి.
అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in



ప	డ	వ

పడవ

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

ప	డ	వ
1	2	3

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

1, 2, 3 అక్షరాలు కలిపి చదవండి

3, 2 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) కింది బొమ్మలు ప, డ, వ అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

SCERT ANDHRA PRADESH

పలక

పనస 

డప్పు

డబ్బా 

వంకాయ

వల 

(ఊ) పదాలను చదవండి. 'వ' అక్షరం కింద గీత గీయండి

పడవ   వడ

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ప డ వ

(ఇ) కింది బొమ్మ మీద ఉన్న అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

....

....

....

....

సృజనాత్మకత

SCERT ANDHRA PRADESH

పిల్లలూ ! చుక్కలు కలుపుతూ చిత్రం గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.





P1R3Q7

చందమామరావె

www.apteachers.in

న, స

చందమామ రావె జాబిల్లిరావె
కొండెక్కిరావె కోటిపూలు తేవె
బండెక్కిరావె బంతిపూలు తేవె
తేరుమీద రావె తేనెపట్టు తేవె
పల్లకిలో రావె పాలుపెరుగు తేవె
పరుగెత్తిరావె పనస పండు తేవె
నామాట వినవె నట్టింట బెట్టవె
అన్నిటిని తేవె అందరికి ఇయ్యవె



SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.



SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "పనస" పదానికి '○' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "పనస" పదానికి '○' చుట్టండి.

రవి పనస తొనలు తిన్నాడు

రవి పనస గింజ నాటాడు

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in



ప	న	స

పనస

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

ప	డ	వ	న	స
1	2	3	4	5

1వ అక్షరం ఏమిటి?

4వ అక్షరం ఏమిటి?

5వ అక్షరం ఏమిటి?

1, 4, 5 అక్షరాలు కలిపి చదవండి

3, 5 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) కింది బొమ్మలు ప,న,స అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

SCERT ANDHRA PRADESH

పరుపు 

పటం 

నంది

నక్క 

సంచి

సపోట 

(ఊ) కింది పదాలను చదవండి.

వస	పన	వడ	పనస	నవనవ
పస	నన	పడవ	పసపస	నసనస

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ప న స

(ఇ) పనస బొమ్మ మీద గల అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.



సృజనాత్మకత

పిల్లలూ ! చుక్కలు కలుపుతూ చిత్రం గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.





SCERT ANDHRA PRADESH

U8X2Q7

2 మేలుకొలుపు

www.apteachers.in

గ, ం

చిన్నారి పొన్నారి చిట్టి నాతల్లి!
చుక్కల్లో చంద్రుడూ చూడవచ్చాడు
తెల్లవారొచ్చింది కోడి కూసింది
చూచేటి అక్కల్లు చూడరారమ్మ
గంప కిందాకోడి గుడ్డుపెట్టింది
ఆడేటి పిల్లల్లు చూడరారమ్మ
ఆడేటి వారికి అచ్చావు పాలు
పాడేటి వారికి పాల మీగడలు



SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.

SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "గంప" పదానికి '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "గంప" పదానికి '◯' చుట్టండి.



గంప కింద కోడి ఉంది



గంప కింద కోడి గుడ్డు పెట్టింది

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in



గ	ం	ప

గంప

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

గ	ం	ప	స	న	డ
1	2	3	4	5	6

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 2 అక్షరాలు కలిపి చదవండి

1, 2, 3 అక్షరాలు కలిపి చదవండి

1,6, 3 అక్షరాలు కలిపి చదవండి

3, 2, 6, 1 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) కింది బొమ్మలు గం, ప అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

గంట

గంగాళం 

పంజరం

పందిరి 

SCERT ANDHRA PRADESH

(ఊ) పదాలను చదవండి. 'గ' అక్షరానికి '◯' చుట్టండి.

నగ	గంప	గడగడ	పండడం
పగ	వంగ	నవనవ	వండడం
పస	వనం	గసగస	వంగడం

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

గ ం ప

(ఇ) కింది అక్షరాలతో ఏర్పడే పదాలను రాయండి.



....

....

....

....

....

....

సృజనాత్మకత

SCERT ANDHRA PRADESH

పిల్లలూ! చుక్కలు కలుపుతూ చిత్రం గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



D2A1H5

ఉడత! ఉడత! హూచ్!

www.apteachers.in

ఉ, త



SCERT ANDHRA PRADESH

ఉడత... ఉడత... హూచ్
ఎక్కడికెళతావోచ్
సంతకు వెళతానోచ్
ఏమిటి తెస్తావోచ్
బెల్లం తెస్తానోచ్
నాకు ఇస్తావా?
నేనివ్వను... పో... పో...
మా పాపకిస్తాను...

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.

SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "ఉడత" పదానికి '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "ఉడత" పదానికి '◯' చుట్టండి.

ఉడత జామపండును తింటున్నది

ఉడత చేతిలో సంచి ఉంది

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in

ఉ	డ	త

ఉడత

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

ఉ	డ	త	ప	డ	వ
1	2	3	4	5	6

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

1, 2, 3 అక్షరాలు కలిపి చదవండి

4, 5, 6 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) కింది బొమ్మలు ఉ, త అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

ఉల్లి 

ఉంగరం

తల

తలుపు 

SCERT ANDHRA PRADESH

(ఊ) పదాలను చదవండి. 'త' అక్షరానికి '◯' చుట్టండి.

తడ	సంత	సగం	ఉండ
వడ	వంత	సంతసం	తడవడం
గడ	గంత	పంతం	నడపడం

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ఉ డ త

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

త	ఉ	డ
ప	స	న
గ	ం	వ

సృజనాత్మకత

పిల్లలూ! చుక్కలు కలుపుతూ చిత్రం గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT ANDHRA PRADESH

3 తకధిమి తోం

www.apteachers.in

G1F8N4

బ, ల

తోం తోం తకధిమి తోం
తధిగిణ తధిగిణ తకధిమి తోం
తబల దరువులు ధింతక మోగెను
పాటకు తంబుర శృతిగా కలిసెను
వీణ వయొలిన్ జతగా చేరెను
అందెల రవళులు సవ్వడి చేసెను
తోం తోం తకధిమి తోం
తధిగిణ తధిగిణ తకధిమి తోం

SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "తబల" పదానికి '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "తబల" పదానికి '◯' చుట్టండి.

SCERT ANDHRA PRADESH

నాన్న తబల కొనిచ్చాడు

రహీమ్ తబల వాయించాడు

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in

త	బ	ల

తబల

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

త	బ	ల
1	2	3

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

1, 3 అక్షరాలు కలిపి చదవండి

3, 2, 3, 2 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) కింది బొమ్మలు బ, ల అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

బడి

బంతి



లడ్డు

లవంగం

SCERT ANDHRA PRADESH

(ఊ) పదాలను చదవండి. 'బ' అక్షరానికి '◯' చుట్టండి.

తల	బండ	తలగడ	లవంగం
లత	బలపం	తడవడం	గడగడ
తబల	బడబడ	తడపడం	లత తలగడ

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

త బ ల

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

ఉ	త	డ
బ	ప	వ
ల	ం	గ

సృజనాత్మకత

పిల్లలూ! చుక్కలు కలుపుతూ చిత్రం గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT ANDHRA PRADESH

www.apteachers.in

అరక

అ, ర, క

SCERT ANDHRA PRADESH

అరక అరక ఇది మన అరక
కలపతో చేసిన చక్కని అరక
పొలమును చక్కగ దున్నే అరక

మిట్టను, మెట్టను దున్నే అరక
రైతుకు అండగ ఉండే అరక
అరక అరక ఇది మన అరక

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.



SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "అరక" పదానికి ' ◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "అరక" పదానికి ' ◯' చుట్టండి.

రైతు అరకతో పొలం వెళ్లాడు



రైతు అరకతో పొలం దున్నుతున్నాడు

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in



అ	ర	క

అరక

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

అ	ర	క
1	2	3

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

1, 2 అక్షరాలు కలిపి చదవండి

3, 2, 3, 2 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) కింది బొమ్మలు అ, ర, క అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

అద్దం 

అరటి 

రంపం

రథం

కప్ప 

కవ్వం

SCERT ANDHRA PRADESH

(ఊ) పదాలను చదవండి. 'అ,ర,క' అక్షరాలకు '◯' చుట్టండి.

అల	అరక	కడప	అండ	రకం	కరకర	అడగడం
కల	పరక	కడవ	కండ	రసం	గరగర	కడగడం
వల	నలక	కలప	బండ	రంపం	బరబర	అలకడం

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

అ ర క

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

అ	ం	గ
ర	బ	ప
న	క	డ

సృజనాత్మకత

పిల్లలూ! చుక్కలు కలుపుతూ చిత్రం గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.





SCERT ANDHRA PRADESH

V2X8L9

4 ఊహాల ఊయల

www.apteachers.in

ఊ, య

ఊపూ! ఊపూ! ఊయల
హాయిగ ఊగెద ఊయల
ముందు వెనుకలకు ఊయల
పోవుచునుండే ఊయల
పొడవు త్రాళ్లుగల ఊయల
పొసగును సౌఖ్యము ఊయల
ప్రక్కకు ఊపిన ఊయల
వంకర తిరుగును ఊయల
సమముగ విడువుము ఊయల
చక్కగ ఊగెద ఊయల

SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.

SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "ఊయల" పదానికి '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "ఊయల" పదానికి '◯' చుట్టండి.

అమ్మ పాపను ఊయలలో పడుకోబెట్టింది

ఊయలలో పాప నిదురపోతుంది

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in

ఊ	య	ల

ఊయల

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

ఊ	య	ల	త	ం	బ
1	2	3	4	5	6

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 2, 3 అక్షరాలు కలిపి చదవండి

4, 3 అక్షరాలు కలిపి చదవండి

6, 3, 5 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) కింది బొమ్మలు ఊ, య అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

ఊడ



ఊరు



యముడు

యంత్రం



SCERT ANDHRA PRADESH

(ఊ) పదాలను చదవండి. 'ఊ' అక్షరానికి '◯' చుట్టండి.

ఊక	ఊయల	ఉలవ	లయం
ఊల	ఊగడం	వలయం	ఉండడం
ఊతం	ఊడవడం	ఉతకడం	ఉడకడం

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ఊ య ల

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

ఊ	త	డ
గ	య	వ
ల	ం	క

సృజనాత్మకత

పిల్లలూ! చిత్రానికి తగిన రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT ANDHRA PRADESH

బావా బావా పన్నీరు

www.apteachers.in

మ, చ

బావా బావా పన్నీరు
బావను పట్టుకు తన్నేరు
వీధీ వీధీ తిప్పేరు
వీసెడు గంధం పూసేరు
చావడి గుంజకు కట్టేరు
చప్పిడి గుద్దులు గుద్దేరు
పట్టె మంచం వేసేరు
పాతిక గుద్దులు గుద్దేరు
నులక మంచం వేసేరు
నూరు గుద్దులు గుద్దేరు

SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.



SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "మంచం" పదానికి '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "మంచం" పదానికి '◯' చుట్టండి.

తాత నవారు మంచంపై కూర్చున్నాడు

మేరి మంచం మీద పడుకుంది

www.apteachers.in

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

మ	ం	చ	ం

మంచం

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

మ	చ	ం	ల	అ	క
1	2	3	4	5	6

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 3, 2, 3 అక్షరాలు కలిపి చదవండి

5, 4, 6 అక్షరాలు కలిపి చదవండి

6, 3, 2, 3 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) కింది బొమ్మలు మ, చ అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

మందారం



మంట

చక్రం



చదరం



SCERT ANDHRA PRADESH

(ఊ) పదాలను చదవండి. మ, చ అక్షరాలకు '◯' చుట్టండి.

రమ	మంచం	కమలం	చలనం	మడత	మంచం
మర	కంచం	కవచం	వచనం	మడత	మడవడం
మనం	మరక	అమల	సమయం	చకచక	నడవడం

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.

మంచం

(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

మంచం

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

మ	ప	డ
ర	గ	వ
న	ం	చ

సృజనాత్మకత

SCERT ANDHRA PRADESH

పిల్లలూ! చిత్రానికి తగిన రంగులు వేయండి. పేరు రాయండి.





5 ఆట

www.apteachers.in

ఆ, ట

T9P7V7

SCERT ANDHRA PRADESH

ఆటలంటే మాకిష్టం
పాటలంటే మాకిష్టం
ఆటలకన్నా పాటలకన్నా
అల్లరిపనులే మాకిష్టం
కొత్తదుస్తులు మాకిష్టం
పౌడరు తిలకం మాకిష్టం

దుస్తులుకన్నా పౌడరుకన్నా
మట్టిలో ఆటలు మాకిష్టం
వెన్నెలంటే మాకిష్టం
వానలంటే మాకిష్టం
వెన్నెలకన్నా వానలకన్నా
అమ్మ ముద్దులే మాకిష్టం

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.

SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "ఆట" పదానికి '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "ఆట" పదానికి ' ◯ ' చుట్టండి.

లత తొక్కుడు బిళ్ల ఆట ఆడుతున్నది

దాగుడు మూతల ఆట ఆడుతున్నారు

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

ఆ	ట

ఆట

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

www.apteachers.in

ఆ	ట	మ	ం	చ	డ
1	2	3	4	5	6

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 2 అక్షరాలు కలిపి చదవండి.

3, 4, 2 అక్షరాలు కలిపి చదవండి.

1, 3, 6 అక్షరాలు కలిపి చదవండి.

(ఉ) కింది బొమ్మలు ఆ, ట అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

ఆవు



ఆకు



టమాట

టపాకాయ

SCERT ANDHRA PRADESH

(ఊ) పదాలను చదవండి. ఆ, ట అక్షరాలకు '◯' చుట్టండి.

ఆట	పంట	అటక	టపటప	వడల వంట
ఊట	మంట	అచట	కటకట	కంద పంట
వంట	ఆలయం	ఆవడ	టకటక	ఆట ఆడటం అవసరం
గంట	ఆగడం	ఆమడ	పడమట	మనం ఆట ఆడగలం

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ఆ ట

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

ఆ	క	డ
ప	గ	వ
న	ం	ట

సృజనాత్మకత

పిల్లలూ! చిత్రానికి తగిన రంగులు వేయండి. పేరు రాయండి.

SCERT ANDHRA PRADESH

J1D3Z1

జడ - దండ

www.apteachers.in

జ, ద

సీతమ్మ వాకిట సిరిమల్లె చెట్టు
సిరిమల్లె చెట్టేమో విరగబూసింది
చెట్టు వంచకుండా కొమ్మ వంచండి
కొమ్మ విరగకుండా పూలు కోయండి
కోసిన పూలన్నీ దండ గుచ్చండి
దండ తీసుకువెళ్ళి సీతకివ్వండి
రాముడంపాడమ్మ సిరిమల్లె దండ
ముడుచుకో సీతమ్మ ముచ్చటగ జడనిండ



SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.



SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "జడ, దండ" పదాలకు '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "జడ, దండ" పదాలకు '◯' చుట్టండి.

అమ్మ పాపకు జడ వేస్తున్నది

పాప మెడలో ముత్యాల దండ

(ఇ) చిత్రం చూడండి. పదం చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in

జ	డ

జడ



ద	ం	డ

దండ

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

జ	డ	దం	ల	త
1	2	3	4	5

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 2 అక్షరాలు కలిపి చదవండి.

3, 2 అక్షరాలు కలిపి చదవండి.

4, 5, 1, 2 అక్షరాలు కలిపి చదవండి.

(ఉ) కింది బొమ్మలు జ, ద అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

SCERT ANDHRA PRADESH

జనం

జల్లెడ 

దండం

దంతం

(ఊ) పదాలను చదవండి. జ, ద అక్షరాలకు '◯' చుట్టండి.

జడ	జలజ	జలం	పంజరం	గజగజ
జత	జలగ	జనం	అందరం	జరజర
గద	దండం	గజం	దవనం	పదపద
దయ	దంతం	జగం	దండకం	దడదడ

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

జ డ   ద ం డ

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

జ	క	డ
ప	గ	వ
ద	ం	ర

SCERT ANDHRA PRADESH

సృజనాత్మకత

పిల్లలూ! చిత్రానికి తగిన రంగులు వేయండి. పేరు రాయండి.



6 ఇల్లు - ఈగ

www.apteachers.in

ఇ, ఈ



ఈగా! ఈగా! వెళ్ళిపో
ఇల్లు విడిచి వెళ్ళిపో
సుబ్బరంగ నువ్వుంటే
చెప్పకుండా నే వెళ్తా
దోమా! దోమా! వెళ్ళిపో
దూరంగా వెళ్ళిపో
మురుగునీరు లేకుంటే
తిరిగైనా చూడను పో

SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.



చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "ఇ, ఈ" అక్షరాలకు సున్న '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో "ఇటుక , ఈక " పదాలకు ' ◯ ' చుట్టండి.

ఇటుకలతో ఇల్లు కడుతున్నాడు

ఈ ఈక కోడి ఈక

SCERT ANDHRA PRADESH

(ఇ) చిత్రాలను చదవండి. పదంలోని మొదటి అక్షరానికి '◯' చుట్టండి. వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in



ఇటుక



ఈల

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

ఇ	ఈ	త	గ	ల
1	2	3	4	5

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

2, 3 అక్షరాలు కలిపి చదవండి.

2, 4 అక్షరాలు కలిపి చదవండి.

2, 5 అక్షరాలు కలిపి చదవండి.

1, 5 అక్షరాలు కలిపి చదవండి.

(ఉ) కింది బొమ్మలు ఇ, ఈ అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

ఇసుక

ఇడ్లీ 

ఈగ

ఈటె

SCERT ANDHRA PRADESH

(ఊ) కింది పదాలు, వాక్యాలు చదవండి. ఇ, ఈ అక్షరాలకు ' ◯ ' చుట్టండి.

ఇక	ఇంత	ఈక	ఈదడం
ఇచట	ఇవతల	ఈత	ఈగ తల

ఈ ఈల కమల ఈల ఈ గంప లత గంప

ఈ దండ వసంత దండ ఈ పంట కంద పంట

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ఇ ల ఈ గ

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

ఇ	క	డ
త	గ	ల
ద	ం	ఈ

SCERT ANDHRA PRADESH

సృజనాత్మకత

పిల్లలూ! చుక్కలు కలుపుతూ చిత్రం గీయండి. రంగులు వేయండి.



ఎలుకమ్మ

www.apteachers.in

ఎ, ఏ, ఐ

K7T2I8

ఎక్కడికెళ్ళావ్ ఎలుకమ్మా?
చేలోకెళ్ళా చిట్టెమ్మా!
ఎట్లా వెళ్ళావ్ ఎలుకమ్మా?
చీకటి చాటున చిన్నమ్మా!
ఏమేం తెచ్చావ్ ఎలుకమ్మా?
గింజలు తెచ్చా బుజ్జమ్మా!
ఎక్కడ దాచావ్ ఎలుకమ్మా?
కలుగులో దాచా కన్నమ్మా!
ఎన్నాళ్ళొస్తాయ్ ఎలుకమ్మా?
ఐదేళ్ళొస్తాయ్ ఎల్లమ్మా!



SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.



చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "ఎ, ఏ, ఐ' అక్షరాలకు సున్న '◯' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో 'ఎ, ఏ,' అక్షరాలకు '◯' చుట్టండి.



ఏనుగుకు దెబ్బ తగిలింది

ఎలుక మందు వేసింది

SCERT ANDHRA PRADESH

(ఇ) చిత్రాలను చదవండి. పదంలోని మొదటి అక్షరానికి '◯' చుట్టండి. వర్ణమాలలో గుర్తించండి.

www.apteachers.in

ఎలుక


ఏనుగు

ఐదు

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

ఎ	డ	ం	ఏ	ఐ	మ
1	2	3	4	5	6

1వ అక్షరం ఏమిటి?

4, 5 అక్షరాలు ఏమిటి?

1, 3, 2 అక్షరాలు కలిపి చదవండి.

1, 2, 6 అక్షరాలు కలిపి చదవండి.

(ఉ) కింది బొమ్మలు ఎ, ఏ, ఐ అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

ఎద్దు


ఎలుగుబంటు


ఏనుగు


ఏరు

ఐరేని

ఐదు

SCERT ANDHRA PRADESH

(ఊ) పదాలను చదవండి. ఎ, ఏ అక్షరాలకు '◯' చుట్టండి.

ఎర ఎడమ ఎకరం ఎండ ఎంత ఏతం ఏల

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ఎ ఏ ఐ   ఎ ర

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

ఎ	క	డ
త	ఏ	ల
మ	ం	ర

SCERT ANDHRA PRADESH

సృజనాత్మకత

పిల్లలూ! చిత్రానికి తగిన రంగులు వేయండి.





7 అమ్మ ఒడి

www.apteachers.in

ఒ, ఓ, ఔ

SCERT ANDHRA PRADESH

ఇది మా బడి
ఇది మా గుడి
ఇది మా అమ్మ ఒడి
ఓరిమితో మరి నేరిమితో
బతుకును దిద్దే అమ్మ ఒడి
మా మనసులకు వెలుగిస్తుంది
మా భవితకు నవతను తెస్తుంది
ఇది మా బడి
ఇది మా గుడి
ఇది మా అమ్మ ఒడి.

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి, అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలో ఎవరేం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.

SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో 'ఒ, ఓ,' అక్షరాలకు ' ◯ ' చుట్టండి.

(ఆ) కింది వాక్యాలలో 'ఒ, ఓ, ఔ " అక్షరాలకు ' ◯ ' చుట్టండి.

ఒరలో కత్తి ఉంది



సముద్రంలో ఓడ ఉంది

అమ్మ ఔషధం ఇచ్చింది

(ఇ) చిత్రం చూడండి. పదంలో 'ఒ, ఓ, ఔ' అక్షరాలను వర్ణమాలలో గుర్తించి '◯' చుట్టండి.

www.apteachers.in

ఒ	ర



ఓ	డ

ఔ	ష	ధ	ం

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

ఒ	ఓ	ఔ	ర	డ	క
1	2	3	4	5	6

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

1, 4 అక్షరాలు కలిపి చదవండి.

3, 4 అక్షరాలు కలిపి చదవండి.

2, 5 అక్షరాలు కలిపి చదవండి.

(ఉ) కింది బొమ్మలు ఒ, ఓ, ఔ అనే అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

ఒంటె 

ఒకటి

ఓటు 

ఓదనం

ఔటు 

ఔషధం 

SCERT ANDHRA PRADESH

(ఊ) పదాలను చదవండి. ఒ, ఓ, ఔ అక్షరాలకు '◯' చుట్టండి.

ఒక	ఒర	ఓడ	ఔర

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలను కలుపుతూ అక్షరాలు రాయండి.



(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ఒ ఓ ఔ ఓ డ

ఒ ఓ ఔ ఓ డ

ఒ ఓ ఔ ఓ డ

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

ఒ	క	డ
న	ఏ	త
ఔ	ఓ	ర

SCERT ANDHRA PRADESH

సృజనాత్మకత

పిల్లలూ! చుక్కలు కలుపుతూ చిత్రం గీయండి. రంగులు వేయండి.



Y2V3X6

మేఘం - ఛత్రం

www.apteachers.in

ఋ, ఖ, ఘ, ఛ, ఝ



ఆటల పాటల పిల్లల్లారా
విన్నారా మీరీ మాటలు
ఋషి అన్నా ముని అన్నా ఒకటే ఒకటే
ఝషమన్నా చేపన్నా ఒకటే ఒకటే
నఖమన్నా గోరన్నా ఒకటే ఒకటే
ఖగమన్నా పక్షన్నా ఒకటే ఒకటే
మేఘమన్నా మొయిలన్నా ఒకటే ఒకటే
ఛత్రమన్నా గొడుగన్నా ఒకటే ఒకటే
అర్థం ఒకటే మాటలు వేరు
వస్తువు ఒకటే పేర్లే వేరు

SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రం గురించి మాట్లాడండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.



చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "ఋ, ఖ, ఘ, ఛ, ఝ, " అక్షరాలకు సున్న ' ◯ ' చుట్టండి.

(ఆ) కింది చిత్రాలను చూడండి. వాక్యాలలో ఖ, ఝ, ఋ అక్షరాలకు ' ◯ ' చుట్టండి.



ఖరం అంటే గాడిద

ఝరి అంటే వాగు



ఋక్షం అంటే ఎలుగు

SCERT ANDHRA PRADESH

(ఇ) కింది చిత్రాలు చూడండి. పదంలో "ఋ, ఖ, ఘ, ఛ, ఝ" అక్షరాలకు '◯' చుట్టండి. వీటిని వర్ణమాలలో కూడా గుర్తించండి.

www.apteachers.in

ఋ	షి



ఖ	ర్జూ	ర	ం



ఘ	ట	ం

ఛ	త్ర	ం



ఝ	ష	ం

SCERT ANDHRA PRADESH

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

ఖ	ఘ	ఝ	ర	ట	ం
1	2	3	4	5	6

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

1, 4, 6 అక్షరాలు కలిపి చదవండి

3, 4, 6 అక్షరాలు కలిపి చదవండి

2, 5, 6 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) గళ్ళలో ఖ, ఘ, ఛ, ఝ, ఋ అక్షరాలను గుర్తించండి. ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క రంగు వేయండి.

వ	ఛ	ఘ	స	ఖ
మ	ఝ	ఖ	ల	ఋ
ట	ఋ	డ	ద	ఝ
న	ఖ	ఘ	ఛ	అ
ర	ప	క	య	ఇ

(ఊ) కింది పదాలను చదవండి. 'ఖ, ఝ' అక్షరాలకు '◯' చుట్టండి.

ఖరం ఖగం నఖం ఘటం ఘనం ఝషం ఝరం

రాయండి

www.apteachers.in

(అ) కింది అక్షరాలు కలుపుతూ పదాలు రాయండి.

న
ఖం
శం

షం
ఝ
రం

(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ఖ ర ం   న ఖ ం   ఘ ట ం   ఝ ష ం

SCERT ANDHRA PRADESH

సృజనాత్మకత

పిల్లలూ! చిత్రానికి తగిన రంగులు వేయండి.

8 పాఠశాల పండుగ

www.apteachers.in

Y2V3X6

ఠ, ఢ, ణ, థ, ధ.

SCERT ANDHRA PRADESH

పండుగండి పండుగ
పాఠశాల పండుగ
పిల్లలంత చేరిరి
సందడెంతొ చేసిరి
ఢంకా మోగించిరి
వీణను వాయించిరి

పాటలెన్నొ పాడిరి
వింత కథలు చెప్పిరి
నాటకాలు ఆడిరి
నాట్యములే చేసిరి
బహుమతులే గెల్చిరి
బంధుజనులు మెచ్చిరి

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రం గురించి మాట్లాడండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.

చదవండి

SCERT ANDHRA PRADESH

(అ) గేయంలోని వాక్యాలలో 'ఠ, ఢ, ణ, ఢ' అక్షరాలకు '◯' చుట్టండి.

(ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. వాక్యాలలో 'ఠ, ఢ, ణ,' అక్షరాలకు '◯' చుట్టండి.



పాఠశాల గంట గణ గణ మోగింది

ఢంకా ఢమఢమ మోగింది

(ఇ) కింది చిత్రాలు చూడండి. పదంలో "ఠ, ఢ, థ, ధ" అక్షరాలకు '◯' చుట్టండి. వీటిని వర్ణమాలలో '◯' చుట్టండి www.apteachers.in



క	ం	ఠ	ం



ఢ	ం	కా



ప	థ	ం



ధ	న	ం

SCERT ANDHRA PRADESH

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చెప్పండి.

ఢ	ణ	థ	ధ
1	2	3	4
ం	క	ర	ఠ
5	6	7	8

3, 4 అక్షరాలు ఏమిటి?

7, 8 అక్షరాలు ఏమిటి?

7, 3, 5 అక్షరాలు కలిపి చదవండి

4, 7 అక్షరాలు కలిపి చదవండి

1, 5, 6 అక్షరాలు కలిపి చదవండి

(ఉ) గళ్ళలో ఠ, ఢ, ణ, థ, ధ అక్షరాలను గుర్తించండి. ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క రంగు వేయండి.

ఠ	ఛ	ఠ	స	ణ
ఢ	ఝ	ఢ	ల	ధ
ణ	ఋ	ణ	ద	ఠ
థ	ఖ	థ	ఛ	ధ
ద	ఠ	ధ	ణ	థ

(ఊ) కింది పదాలను చదవండి. 'థ, ణ' అక్షరాలకు '◯' చుట్టండి.

కంఠం కథ పథం రథం ధనం ఢంక గణగణ

రాయండి

www.apteachers.in

(అ) కింది అక్షరాలు కలుపుతూ పదాలు రాయండి.

ధ — నం ______
ధ — ర ______

క — ణం ______
క — మఠం ______

(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

క ం ఠ ం   ధ ం క   ఫ ణ ం   క ధ

SCERT ANDHRA PRADESH

సృజనాత్మకత

పిల్లలూ! చిత్రానికి తగిన రంగులు వేయండి. పేరు రాయండి.



______

www.apteachers.in

ఫ, భ, శ, ష, హ, ళ క్ష

సిరులనిచ్చే కన్నతల్లీ
శుభము గూర్చే కల్పవల్లీ
ఎల్లవేళల నీదు కృప వెద
జల్లి బ్రోవవె పాలవెల్లి

పౌరుషముతో తెలుగు వీరుల
తీర్చిదిద్దిన తల్లివమ్మా
మోక్ష పదమిల చూపవే
వనజాక్షి మా అమ్మరో



SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రం గురించి మాట్లాడండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.



చదవండి

(అ) గేయంలోని వాక్యాలలో "ఛ, ళ, ష, క్ష" అక్షరాలకు సున్న '◯' చుట్టండి.

(ఆ) కింది బొమ్మలు చూడండి. వాక్యాలలో "ఫ, క్ష" అక్షరాలకు '◯' చుట్టండి.



సీతాఫలం తియ్యన

అందని ద్రాక్ష పుల్లన

SCERT ANDHRA PRADESH

(ఇ) చిత్రం చూడండి. చిత్రం కింది పదంలోని శ, ష, ళ, అక్షరాలకు '◯' చుట్టండి. వర్ణమాలలో కూడా గుర్తించండి.

www.apteachers.in

క	ల	శ	ం



మే	ష	ం

తా	ళ	ం

(ఈ) కింది గళ్ళలో అక్షరాలు చదవండి.

ఫ	ల	భ	ం
1	2	3	4
శ	హ	ళ	క్ష
5	6	7	8

1వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

8వ అక్షరం ఏమిటి?

1, 2, 4వ అక్షరాలు కలిపి చదవండి.

2, 8 అక్షరాలు కలిపి చదవండి.

(ఉ) గళ్ళలో ఫ, భ, శ, ష, హ, ళ, క్ష అక్షరాలను గుర్తించండి. ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క రంగు వేయండి.

ఫ	భ	ష	ళ	ఫ
శ	ర	ధ	ఖ	హ
హ	ఢ	ధ	క్ష	భ
ఫ	ణ	క్ష	ఛ	ళ
భ	శ	ష	ళ	ష

SCERT ANDHRA PRADESH

(ఊ) కింది పదాలను చదవండి. "ఫ, భ, శ, ష, హ, ళ" అక్షరాలకు '◯' చుట్టండి.

ఫలం	సభ	కళ	శరం	ఉష	లక్ష
ఫలకం	భజన	సరళ	శంఖం	ఔషధం	అక్షరం
హలం	భయం	గళం	శకటం	తళతళ	తక్షణం

రాయండి

www.apteachers.in

(అ) కింది అక్షరాలు కలుపుతూ పదాలు రాయండి.

గ, ద — ళం

ల, ర — క్ష

(ఆ) చుక్కలు కలుపుతూ గీతల్లో రాయండి.

ఫ ల కం   భ ర ణం   హా లం

SCERT ANDHRA PRADESH

సృజనాత్మకత

పిల్లలూ! చుక్కలు కలుపుతూ చిత్రం గీయండి. రంగులు వేయండి.





www.apteachers.in

9 గలగల మాటలు

వర్ణమాల క్రమం

గలగల గలగల సవ్వడితో
కిలకిల కిలకిల నవ్వులతో
బిరబిర బిరబిర నడిచాము
గబగబ గబగబ పోయాము
దమదమ దమదమ ఢమరులు మోగెను
సుడివడి సుడివడి గాలులు వీచెను
పెళపెళ పెళపెళ ఉరుములు ఉరిమెను
తళతళ తళతళ మెరుపులు మెరిసెను
చిటపట చిటపట చినుకులు కురిసెను
జలజల జలజల ఏరులు పారెను
కలకల కలకల పూవులు విరిసెను
వడివడి వడివడి పూలు కోసుకొని
చకచక చకచక మాలలు కట్టి
బిలబిల బిలబిల గుడికి చేరుకొని
దేవుని మెడలో దండలు వేసి
దీవెనలిమ్మని మొక్కితిమి

SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రం గురించి మాట్లాడండి.

(ఇ) కింది చిత్రం ఆధారంగా మాట్లాడండి.

SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) గేయంలో మీరు నేర్చుకున్న అక్షరాలను గుర్తించి '◯' చుట్టండి.

(ఆ) పాఠం గేయంలో జంట పదాలను గుర్తించి ' ◯ ' చుట్టండి. ఉదా: గలగల, గబగబ

(ఇ) అచ్చు అక్షరాలు ఉన్న పూలను గుర్తించండి. '✓' గుర్తు పెట్టండి.

(ఈ) కింది పదాలను చదవండి. 'క, గ, ల' అక్షరాలకు '◯' చుట్టండి.

www.apteachers.in

కరకర	గలగల	చకచక	డబడబ	మలమల
కళకళ	గరగర	జరజర	దమదమ	వలవల
కటకట	గబగబ	జలజల	పకపక	సలసల
కణకణ	గడగడ	టకటక	బరబర	హరహర

(ఉ) కింది వాక్యాలను చదవండి. 'నడక' పదానికి '◯' చుట్టండి.

కమల జడ	వంకర నడక	కడవల జత
కడప నగరం	వనజ పలక	కలహంస నడక
మర పడవ	ఆలయ రథం	గడప ఇవతల

SCERT ANDHRA PRADESH

(ఊ) వర్ణమాల చదవండి. అచ్చు అక్షరాలకు '◯' చుట్టండి.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః ం

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ ష స హ ళ క్ష ఱ

రాయండి

www.apteachers.in

(అ) గళ్ళలోని పదాలను వర్ణమాల క్రమంలో వరుసగా రాయండి.

ఊయల	బలపం	ఉడత	వనం	ఓడ	ఈగ
గంప	పనస	కలం	చదరం	జడ	ఢంక
దండ	అరక	రంపం	ఆట	శనగ	సంబరం

______ ______ ______ ______
______ ______ ______ ______
______ ______ ______ ______
______ ______ ______ ______
______ ______ ______ ______

SCERT ANDHRA PRADESH

(ఆ) ఖాళీలలో సరైన అక్షరాలను రాయండి.

అ ___ ___ ఈ ఉ ___ ఋ ౠ ఌ ౡ
ఎ ___ ఐ ___ ఓ ___ అం అః
క ___ ___ ఘ ఙ
___ చే ఛ జ ఝ ___ ఞ
___ ఠ డ ___ ణ
త థ ___ ధ ___
___ ఫ ___ భ ___
య ___ ల వ ___ ష ___ హ ___ క్ష ఱ

(ఇ) పదాలను జతపరచి వాక్యాలు రాయండి.

మనం	చకచక	నడవగలం
	కరకర	నమలగలం
	గబగబ	చదవగలం

______
______
______

గుణింతాలం

www.apteachers.in



గుణింతాలం... గుణింతాలం
అచ్చుల మారు రూపాలం
హల్లులకే మేం ప్రాణాలం

'అ' కు గుర్తు తలకట్టు ____ '✓'
'ఆ' కు గుర్తు దీర్ఘం ____ 'ా'
'ఇ' కు గుర్తు గుడి ____ 'ి'
'ఈ' కు గుర్తు గుడిదీర్ఘం ____ 'ీ'
'ఉ' కు గుర్తు కొమ్ము ____ 'ు'
'ఊ' కు గుర్తు కొమ్ముదీర్ఘం ____ 'ూ'
'ఋ' కు గుర్తు ఋత్వం ____ 'ృ'
'ౠ' కు గుర్తు ఋత్వదీర్ఘం____'ౄ'
'ఎ' కు గుర్తు ఎత్వం ____ 'ె'
'ఏ' కు గుర్తు ఏత్వం ____ 'ే'
'ఐ' కు గుర్తు ఐత్వం ____ 'ై'
'ఒ' కు గుర్తు ఒత్వం ____ 'ొ'
'ఓ' కు గుర్తు ఓత్వం ____ 'ో'
'ఔ' కు గుర్తు ఔత్వం ____ 'ౌ'



SCERT ANDHRA PRADESH

వినండి - మాట్లాడండి

www.apteachers.in

(అ) పిల్లలూ! గుణింత గుర్తుల గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పిల్లలూ! చిత్రాలు చూడండి. వాటి గురించి మాట్లాడండి.


✓ — కడవ

ా — కాకర


ి — విమానం


ీ — చీమ

ు — తుపాకి

ూ — తూనీగ

ృ — కృష్ణుడు


ె — నెమలి


ే — గేదె

ై — పైరు

ొ — కొడవలి

ో — కోతి


ౌ — నౌక

SCERT ANDHRA PRADESH

చదవండి

(అ) పిల్లలూ! పై చిత్రాలు చూడండి. పదాలలో కింది గుర్తులతో ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

✓, ా, ి, ీ, ు, ూ, ృ, ె, ే, ై, ొ, ో, ౌ

(ఇ) కింది అక్షరాలకు వాటి గుర్తులను జతపరచండి.

www.apteachers.in

అ	ీ
ఇ	ి
ఉ	ు
ఋ	ృ

ఆ	ీ
ఈ	ా
ఊ	ూ
ౠ	ై
ఐ	ౄ

ఏ	ొ
ఒ	ే
ఔ	ె
ఓ	ో
ఎ	ౌ

(ఈ) కింది బొమ్మలు ా, ి, ీ గల గుణింత అక్షరాలతో మొదలవుతాయి. వాటి పేర్లు చెప్పండి.

తాత కాకర

మిరప  జింక 

చీమ  పీత 

SCERT ANDHRA PRADESH

(ఉ) కింది గళ్ళలో “ా, ి, ృ, ె, ో, ై, ొ” లను గుర్తించి రంగులు వేయండి.

ీ	ై	ొ	ి	ా
ూ	ె	ౌ	ు	ౄ
ే	ొ	ృ	ో	ీ
ా	ూ	ు	ీ	ే
ూ	ో	ె	ై	ా

రాయండి

www.apteachers.in

(అ) గుర్తుల ఆధారంగా చుక్కలతో గుణింత గుర్తులను కలపండి.



సృజనాత్మకత

పిల్లలూ! చిత్రానికి తగిన రంగులు వేయండి. పేరు రాయండి.





____

SCERT ANDHRA PRADESH

M3E1P4

పద్య రత్నాలు

www.apteachers.in

పద్యం పాడుదాం

గంగిగోవుపాలు గరిటెడైనను చాలు
కడివెడైన నేమి ఖరము పాలు
భక్తిగలుగు కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినురవేమ!



నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల?
చదువ పద్యమరయ చాలదా యొక్కటి
విశ్వదాభిరామ వినుర వేమ!

వాక్కు వలన గలుగు వరమగు మోక్షంబు
వాక్కు వలన గలుగు వసుధ ఘనత
వాక్కు వలన గలుగు నెక్కుడైశ్వర్యముల్
విశ్వదాభిరామ వినురవేమ!



అల్పు డెపుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

నీళ్లలోన మొసలి నిగిడి ఏనుగుబట్టు
బయట కుక్క చేత భంగపడును
స్థానబలిమి కాని తన బల్మి గాదయా
విశ్వదాభిరామ వినుర వేమ!



అనువుగాని చోట నధికులమనరాదు
కొంచెముండుటెల్ల కొదువ కాదు
కొండ అద్దమందు కొంచమై ఉండదా!
విశ్వదాభిరామ వినురవేమ!

SCERT ANDHRA PRADESH

అన్ని దానములను నన్నదానమె గొప్ప
కన్నవారి కంటె ఘనులు లేరు
ఎన్న గురుని కన్న నెక్కువ లేరయా
విశ్వదాభిరామ వినుర వేమ!





అంతరంగమందు నపరాధములు చేసి
మంచివాని వలెనె మనుజుడుండు
నితరు లెరుగకున్న నీశ్వరుడెరుగడా
విశ్వదాభిరామ వినురవేమ!

కృతజ్ఞతాభివందనాలు

www.apteachers.in

ఒకటవ తరగతి పాఠ్యపుస్తకంలో తెలుగు బాలల కోసం బాలసాహిత్యాన్ని సృష్టించిన ప్రాచీన, ఆధునిక రచయితల రచనలను ఎంపిక చేసుకోవడం జరిగింది. పాఠ్యాంశానికి అనుగుణంగా ఒకటి, రెండు పదాలను లేదా పాదాలను మార్చుకోవడం జరిగింది.

అద్వితీయమైన ఈ రచనలను అందించిన క్రింది మహనీయులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

తాళ్ళపాక అన్నమయ్య (చందమామ రావే)

యోగి వేమన (పద్యరత్నాలు)

వేటూరి ప్రభాకర శాస్త్రి (మేలుకొలుపు)

దేవులపల్లి కృష్ణశాస్త్రి (అమ్మ ఒడి)

చింతా దీక్షితులు (తారంగం)

బి.వి. నరసింహారావు (తాయిలం)

దొప్పలపూడి రాధాకృష్ణమూర్తి (పడవ)

సమతారావు (ఉడత ఉడత హూచ్)

తురుమెళ్ళ ఇంద్రాణి దేవి (ఊహల ఊయల)

వెలగా వెంకటప్పయ్య (బావాబావా పన్నీరు)

ఆదర్శ సామ్రాట్ (ఆట)

జె సీతారాం (ఇల్లు - ఈగ)

కస్తూరి నరసింహమూర్తి (ఎలుకమ్మ)

కమ్మిశెట్టి వేంకటేశ్వరరావు (శుభదాయిని)

SCERT ANDHRA PRADESH